

# మనసెరుగని మమత

హరిబాబు

అందాన్ని అందరూ కోరుకొంటారు. దానిలో ప్రత్యేకత లేదు. అయితే ఎలాంటి అందం? చెప్పగలిగేవారు అరుదు. అందం కోరుకొని, అందులోనూ విశిష్టమైన ఒక మూర్తిని ఆరాధించేవారి జీవితం వ్యర్థమేనా? ఏమో? జీవితంమాత్రమే సమాధానం చెప్పగలిగిన ప్రశ్న ఇది.

రైలు దూరమవుతున్నకొద్దీ సుజనరావు చూపుకు దూరమవుతున్నాడు. తిరిగి కిటికీ నుండి వంగిచూసింది శ్రీవల్లి. అతడు చెయ్యి ఊపుతున్నాడు. అత డన్నమాటలు జ్ఞాపకం వచ్చాయి—'త్వరగా వస్తావుకదూ వల్లీ! వెళ్ళగానే ఉత్తరం వ్రాయి'-చెవులలో రివ్వున మ్రోగాయి.

'నేను రాను. నేను రాను. తిరిగిరాను—' అనుకున్నది శ్రీ వల్లి.

తనకు తెలుసు. రాక తప్పదు. ఎంత ఇష్టం లేకపోయినా ఈ లోకంకోసం రావాలి. తనకు ఇష్టంలేదని ఎవ్వరికీ చెప్పుకోలేదు. బలవంతానైనా పంపివేస్తారు. 'ఈ ఇష్టంలేని పెండ్లి ఎందుకుచేశారు ప్రభూ!' -అనుకున్నది. గట్టిగా నిట్టూర్చింది.

తన ఆశలలాగ వెనక్కు పరుగెడుతున్న దృశ్యాలవైపు తల త్రిప్పుకుంది.

'ఈ జీవితం ఎందుకు? నే నెందుకు తిరిగి నా కిష్టంలేని భర్తదగ్గరకు రావాలి? ఈ రైలు ఎందుకు వెంటనే కూలిపోకూడదు?' అనుకున్నది.

శ్రీవల్లి ప్రక్కన కూర్చున్నావిడ ఒడిలో పసికందు కెవ్వున కేకతో ఏడిచాడు. ఉలిక్కిపడింది శ్రీవల్లి. ఆ పాప వంక చూసింది.

నల్లని కళ్ళు; ఎర్రటి ఒళ్ళు.

శరీరం పులకరించింది శ్రీవల్లికి. ఎక్కడో చూశానే!—అనుకున్నది.

అవేకళ్లు. ఆ నల్లని కళ్లు—కుమారపతి. నల్లని కళ్లతో కోలముఖం. ఎప్పుడూ అతి ఉత్సాహంగా కనపడే నవ్వు. నవ్వినప్పుడు కనపడే చింతపువ్వుకూర్పువంటి పళ్లు. బుగ్గమీద పడే ఒకరకమైన సన్నని చార. అయిదడుగుల పదంగుళాల మనిషి—శ్రీవల్లి హృదయమంతా కుమారపతి నిండిపోయాడు. ఎప్పటికీ తనకలాంటి వాడే భర్త కావాలనుకొనేది.

తనకున్న అందానికే ప్రయోజనమంటూ ఉంటే కుమారపతివంటి భర్త కావాలి. కాదు కుమారపతే కావాలి. లీలగా అనేక విషయాలు జ్ఞాపకం వచ్చాయి.

పరుగు పందెంలో, హైజంప్, లాంగ్‌జంప్‌లో ఫస్టువచ్చినప్పుడు అభినందనలు తెలప డానికి వెళ్లింది. 'మీరే నన్ను గెలిపించారు. మీరు లేకపోతే నే నెందుకు ఇంత హుషారుగా ఉండేవాడిని?'—అన్నాడు. అది ఒకమోస్తరు తనపై గల ప్రేమను వ్యక్తం చెయ్యడము.

శ్రీవల్లికన్నా రెండేండ్లు సీనియరు. అతడు సైన్సు తో పాసయ్యాడు ఆ సంవత్సరం. తిరిగి తనకు కనబడడు అనుకున్నది. రెండవ సంవత్సరం కాలేజిలో అడుగు పెట్టగానే కన పడి ఉద్యోగమో, పైచదువో ఇంకా నిశ్చయం కాలేదన్నాడు.

అప్పుడు నాయి విడిచి అడిగింది—"మీ రెవ్వరూ"—అని.

"మనమంతా ఒక్కళ్లమే. గోత్రాలుకూడా లేడా ఉన్నాయి" అన్నాడు నవ్వుతూ. చాలా సిగ్గుపడింది. ఇంకేమీ అడగలేదు. తనను ఎలా తెలుసుకున్నాడు? అంటే అతడికి మనసులో ఏమీలేకుండా ఉందా!


'ఈ బంధం తెగరానిది; తెగరానిది'—అను కున్న దా రోజున.

ఆనాడే ఆఖరిగా చూడటం. అతడు ఎటు వెళ్లాడో తెలీదు. మరచిపోవాలన్నా కుమారపతిని మరవలేదు—ఆ నల్లకళ్లు, ఆ నవ్వులో సొగసు. అందమైన ఊహ మనసులోకి రావాలంటే అతడు స్ఫురించా లానెకు. తనకు కుమారపతి దక్కలేదు. పోనీ కుమారపతిలాంటి వాడే కావాలి.

సుజనరావును తాను చూసుకోలేదు. తండ్రి చెప్పారు—అబ్బాయి బాగుంటాడు—అని. తల్లి తండ్రులు చూసిన తరువాత తనకేమనుకున్నది. తన మనసులో ఉండే ప్రతిబింబమే వారి మనసులో నూ ఉండదని ఊహ చేయలేక పోయింది శ్రీవల్లి.

పెండ్లిలో చూసుకొనే అవకాశమేలేకపోయింది. దగ్గరగా తీసుకున్నప్పుడు అతడి కండ్లలోకి చూడలేక చూసింది.

అసలు పోలికే లేదు-గుండ్రని ముఖంలో కండ రాలు ఉబికి తేలి ఉన్నాయి. అంతంతగా ఉన్న తెల్లనికళ్లు. ఆత్రంగా దేనికోసమో వెతుకు




'ఒరేయ్ గోపీ! త్వరగా నా కళ్ళజోడు పట్టుకురా అమ్మా!'

చిత్రం—ఎస్. జయదేవబాబు (మద్రాసు-21)

తున్నాయి. ఆ ముక్కు అందమైనటో తనకు అర్థం కాలేదు. ముఖాన్ని ఆవరించుకుని లావుపాటి చట్రంతో ఉన్న కళ్లజోడు. తన కుమారపతి లాగలేడు. హుషారుగా లోకంలో ఎగిరిపోతున్నట్లు లేడు. అతి నెమ్మదిగా ప్రవహించే నిండు నది లాగ ఉన్నాడు.

తనకే అందం అక్కర్లేదు. తన ఊహా హర్మ్యాలు పునాదులతో కదిలిపోయాయి.

-'నేను మోసగించబడ్డాను. నాకు కావలసింది ఈ అందంకాదు' అనుకున్నది. అగ్నిలాంటి ఆ దుఃఖాన్ని గుండెలో పొదివి పెట్టుకొన్నది. ప్రతి క్షణమూ తన ఆత్మలో ఏడ్చింది. ఏనాటి కానాడు తనభర్తతో దూరమవాలని రెండు నెలలుగా కోరుకుంది. కాని అంతకంతకు దగ్గరవుతున్న దీ బంధమనిపించింది.రెండునెలలూ అత్తగారింటిలో ఉంచి పుట్టింటికి తీసుకు వెళ్లడానికి మేనత్త వచ్చింది. వెళ్లేటప్పుడు ఆయన ఆప్యాయంగా అన్నారు: "వల్లీ! తిరిగి త్వరగా వస్తావుకదూ!" 'రానురాను'-అనుకున్నది శ్రీవల్లి.

ఇవన్నీ జ్ఞాపకంరాగానే కండ్లలో నీరుతిరిగింది.

చల్లగా మెత్తగా తగలగానే అటు చూసింది. పసివాడు కాళ్లు ఎగురవేస్తున్నాడు. కుర్రవాడి బుగ్గమీద వ్రేలుంచి మెల్లగానొక్కింది. నోరంత చేసుకు నవ్వాడు. ఆ తల్లి ఆనందం పట్టలేనంతగా నిట్టూర్చింది.

"ఏ ఊరు వెళ్తున్నారండీ?"-పలకరించింది శ్రీవల్లి.

"కాకినాడ—"

"ఎక్కడనుండి వస్తున్నారు?"

"హైదరాబాదు--"అన్న దావిడ తలఎత్తి శ్రీవల్లివంక చూస్తూ.

"అక్కడ మీవారికి ఉద్యోగమా?"

"అవునండి. పుట్టింటి కెళ్తున్నాము."

రెండునిమిషాల్లో చాలాదగ్గర వా రయ్యారు. భర్త మెడికల్ రిప్రజంటేటివు. అక్కడే ఆసుపత్రిలో ప్రసవించింది. ప్రక్కపెట్టెలో తండ్రి ఉన్నాడు. కాకినాడలో గాంధీనగర్‌లో ఉంటున్నారు. ఇల్లు ఫలానా చోట అని చెప్పిం దావిడ.

"నేను కాకినాడలో మూడేళ్లుఉండి చదువు కున్నానండీ, పి. ఆర్. కాలేజిలో" అంటూ పిల్లవాడిని చేతిలోకి తీసుకొని, "మీవారిపేరు?" —అనడిగింది శ్రీవల్లి.

సిగ్గుపడుతూ ఆవిడ —"కుమారపతిగారు" —అన్నది.

శ్రీవల్లి చేతులు వణికాయి. నరాలన్నీ బిగువు సడలినట్లుగా, జీవం కోల్పోతున్నట్లనిపించింది. పిల్లవాడిని ఒడిలో వేసుకుంది.

"మీ వారేం చేస్తారు?" ఆవిడ అడిగింది.

"లెక్చరర్. గుంటూరులో"—అన్నది శ్రీవల్లి యాంత్రికంగా.

"మీ రెక్కడి కెళ్తున్నారు?"

"పుట్టింటికే—తుని" అన్నది.

నుని పేరు వినగానే ఆవిడ ముఖం విప్పారింది.

"నునిలో మీరెక్కడుంటారు? అక్కడ మా మేనమామ ఉన్నాడు. సాధారణంగా నుని వస్తూంటాము మేము" అన్నది.

శ్రీవల్లి ఏమీ మాట్లాడక ఒక్క క్షణం ఉండి, "మేము మార్కండేయపేటలో ఉంటాము"—అన్నది.

"అరె. మావయ్యా అక్కడే. మీరు..."

"రోడ్డుకు ఆనుకుని పెట్రోలు బంకు ఉన్న ప్రక్కనరున నామనమూర్తి రాజుగారింటి దగ్గర్లో" అన్నది.

"మావాళ్ళు అటు ఆసుపత్రి దగ్గర నాయుడు గారి ఇల్లని ఉంది చూడండి ఆ ప్రక్కనే" అన్న దావిడ.

ఆవిడవంక చూడలేకపోయింది శ్రీవల్లి. యాంత్రికంగా సమాధానమిస్తున్నా—ఈవిడకు నాకులేని అదృష్టమెందుకు? నాకున్న అందంలో సగం కూడా లేదే?—అనుకోసాగింది.

పిల్లవాడి నావిడకు ఇచ్చివేసి కళ్ళు మూసుకు పడుకుంది. ఆవిడ మాటలు ఇంకా వినబడు తున్నాయి.

సామర్లకోటలో దిగిపోతూ, "ఎప్పుడైనా కాకినాడవస్తే మా ఇంటికి రండి. నునివస్తే మీ ఇంటికి వస్తాము" అన్నది.

శ్రీవల్లి మర్యాదకు కూడా పలకలేదు.

నుని వచ్చి రెండు నెలలైనా దాటకుండా గుంటూరునుండి ఉత్తరాలు వచ్చాయి. అన్ను తీసుకువెళ్ళిన నస్తువు కొరకు అనలుదారు తొందరచేశారు.

మంచిరోజు బయలుదేరతీశారు. తండ్రి వెంట వచ్చాడు. మణనరావును బెజవాడలో చూసింది. ఆ నిలబడటం—ఆ నిశ్చలత—ఆ కండ్లజోడులో నుండి ఆర్ద్ర దృక్కులూ—శ్రీవల్లిని పిండి వేశాయి.

'విధి నన్ను సగసాధిస్తూంది...సగసాధిస్తూంది' అనుకున్నది కళ్ళు మూసుకొని.

నాలుగురోజులుండి తిరిగి వెళ్తున్న తండ్రి రెండు కాళ్ళూ పట్టుకొని, 'నాన్నా! నన్ను తీసుకుపో. నే నిక్కడ బ్రతకలేను' అని ఏడ్వా లనుకున్నది. కళ్ళవెంట నీరు రాగానే, "పిచ్చితల్లి. ఎంతకాలమని ఇలా? ఇంక నువ్విక్కడే ఉండిపోవా లమ్మా. ఇదే నీ ఇల్లు" అన్నాడు. భోరున ఏడవా లనిపించింది శ్రీవల్లికి.

తండ్రి వెళ్ళిన మరునాటినుండి ఒక్కర్తీ కూర్చుండి కిటికీలోనుండి శూన్యంలోకిచూస్తూ 'నేను నుని పోవాలంటే నాకు రోగం రావాలి. అప్పుడాయన నన్ను ముట్టుకోరు. నుని పొమ్మంటారు. పోతాను. నాకేదో జబ్బు రావాలి' అను కొనేది.

ఎంత దూరంగా జరగాలనుకొంటూందో అంత దగ్గరగా వెళ్తున్నానేమోనని భయపడేది శ్రీవల్లి. ఇంటిల్లిపాదీ మణనరావు అంటే చూపే

# మనసెరుగని మమత

గౌరవం, దానితో తన పతి ప్రేమగా చూసే విధానాన్ని భరించలేకపోయింది. తననేదో ఉక్కిరి బిక్కిరి చేస్తున్నట్లు అనిపించేది. ఏమయినప్ప టికీ మణనరావు దగ్గరగా తీసుకోగానే నరనరాలూ కృంగిపోయిఅనుభూతి, ఆనందం నశించి, మైకం క్రమ్మినట్లు అయ్యేది. మరదివచ్చి అన్నగారి కాలేజిలో వారికెంత మన్నన ఉన్నదీ చెబుతూంటే వినకూడదనుకుంటూనే వినేది. ఎప్పుడైనా కుమారపతిని మరిచిపోవాలనుకున్నా మణనరావు తన హృదయాన్ని నిండుగా ఆక్రమించుకొన్న ట్లనిపించేదికాదు. ఏదో పొగలాగ మాత్రం వ్యాప్తమయ్యాడనిపించేది శ్రీవల్లికి.

రోజూ తలార స్నానంచేసి తల సరిగా తుడుచు కోకుండా అత్తగారు తుడుస్తానన్నా వద్దని నిర్లక్ష్యంచేసి రాత్రులు గాలివేయడం లేదని ఆకాశంక్రింద కూర్చుంటే కోరుకొన్న రోగం రాక ఏం చేస్తుంది!

జలుబువచ్చి తల భారంగా ఉన్నదని చెబుతూ తలనిండుగా తడుపుకోగానే జ్వరం ముంచు కొచ్చింది. జ్వరం రాగానే మణనరావుతో చెప్పా లనుకుంది—నుని వెళ్ళిపోతానని. మొదటి రెండు రోజులూ సంకోచించింది. మూడవ రోజునుండి తనఒళ్ళు తనకు తెలియలేదు.

జలుబుమీద జ్వరంవల్ల గుండెలకు కఫం పట్టింది. శ్వాసనిశ్వాసలలో పెళ్ళికూతలవంటి ధ్వనులు వినపడుతున్నాయి. ప్రొద్దుట సాయంత్రం డాక్టరు వచ్చి చూసిపోతున్నాడు. మణనరావు కాలేజికి పోయి అతి త్వరలో వచ్చేసి



కోయదంపతులు

చిత్రం—శ్రీ వేణు (నిజామాబాద్)

ఎప్పుడూ ప్రక్కనే కూర్చుండేవాడు. అతడు మీద చెయ్యి వేస్తే వారించేది. "నాకు సూదులు గ్రుచ్చుకొన్నట్లనిపిస్తుంది. వద్దు"—అనేది. మందులూ మాకులూ ఇస్తే వద్దని చిన్నపిల్లలాగా ఏడిచి బ్రతిమాలించుకుని త్రాగేది. మణనరావు ఉండగా ఆవిడ దగ్గరకు ఎవ్వరినీ రానిచ్చేవాడు కాదు.

గుండెకు కఫం పట్టగానే లెనిమెంటమ్ కాంఫర్, అమోనియాసూనె గుండెలకు, వీపుకు రాసి వేడినీటి సంచితో కాపమన్నాడు డాక్టరు. ఆ పనికి మణనరావే పూనుకున్నాడు.

కప్పుకొన్న దుప్పటిని కంఠంవరకు లాక్కొని, "వద్దు, వద్దు. నాకు రాయకండి. నేను రాయించు కోను" అంటూ ఏడవసాగింది. ఈ పని తల్లితో చేయించడం ఇష్టంలేక మణనరావు బలవంతం చేశాడు. తలుపులన్నీ వేసివచ్చి, "వల్లీ! ఈ సమయంలో నానుండికూడా సిగ్గేమిటి?"—అన్నాడు లాలనగా. వినకుండా పూర్తిగా ముసుగు కప్పివేసుకుంది.

దుప్పటి లాగి పారవేసి మంచంమీద కూర్చున్నాడు. చేతులతో గుండెలను బంధించు కొని బిగ్గరగా ఏడవసాగింది. అయినా మణనరావు చిన్నపిల్లల్ని భయపెట్టినట్లు కోపపడుతూ ఆక్రమించుకున్నాడు.

అతడు రాస్తున్నంతసేపూ, "వద్దు. నాకు రాయకండి—రాయకండి" అంటూ ఏడుస్తూనే ఉన్నది.

"నువ్విలా చిన్నపిల్లలాగా అల్లరిచేస్తే అమ్మా, నాన్నా ఏమనుకుంటారు చెప్పు వల్లీ!"—అన్నాడు.

శ్రీవల్లి ఇంకా ఏడుస్తూనే ఉన్నది.

"నీకు ఇలా బలవంతంగా రాస్తున్నందుకు రాక్షసుడుగా నన్ను అనుకో. కాని నేను రాయాలి. రాయకపోతే జబ్బు ఎలా తగ్గుతుంది? చెప్పు" అన్నాడు చిన్నపిల్లలకు నచ్చచెబుతున్నట్లు.

"నాకు ఇష్టంలేదు. నన్ను మా ఊరు పంపి వేయండి" అన్నది రెండు దిండ్లనూ ముఖాని కిరువైపులా కప్పుకుని.

"అమ్మో! నువ్వు వెళ్ళిపోతే ఎలా—నాకు తోచవద్దూ?" అన్నాడు చిన్నగా నవ్వుతూ.

కోపం రెచ్చిపోయింది శ్రీవల్లికి.

"అయితే గొంతు పిసికి చంపివేయండి" అన్నది కోపంతో.

నిశ్చేష్టుడయ్యాడు మణనరావు.

"అదేమిటి వల్లీ! నిన్ను నీకొరకేగా బాధిం చేది?"—అన్నాడు బాధగా.

"నాకోసం కాదు—నాకు మీరంటేనే ఇష్టం లేదు" అన్నది మరీ రెచ్చిపోతూ.

రాస్తున్నవాడల్లా ఆగిపోయాడు.

"నాకు వద్దంటూంటే పెళ్ళి చేశారు. నేను ఇక్కడకు రానంటూంటే పంపించారు. జీవితంలో నే ననుకొన్నవన్నీ నాశనం చేశారు. మీరు ముట్టు

కుంటూంటే నా ప్రాణాలు తోడివేస్తున్నట్లుంటుంది. వద్దన్నా వినరు. నే నెంత దూరంగా పోవాలనిచూస్తే మీరంత దగ్గరగా వస్తున్నారు. ఇలా జబ్బుపడ్డైనా చావనీయరు. నన్ను ఇలా రొష్టుపెట్టి చంపదలచుకొంటే చంపండి. చంపండి''—అంటూ గట్టిగా ఏడిచింది.

సుజనరావు నిలువెల్ల కంపించిపోయాడు.

ఏమీ మాట్లాడకుండా వేడినీటి వంచితో కాపుతున్నాడు. శ్రీవల్లి అలా ఏడుస్తూనే ఉన్నది.

కాపడం అయిన తరువాత వీపుమీద చెయ్యి వేసి మెల్లగా, "వల్లీ! నా కివన్నీ ఎలా తెలుస్తాయి? నువ్వు సిగ్గుపడి దూరంగా జరుగుతున్నా వను కున్నాను...గాని ఇలా బాధపడుతున్నా వనుకో లేదు. నీకు నెమ్మదించగానే నేనే నిన్ను తునిలో వదలివస్తాను. నీ ఇష్టమున్నప్పుడే రావచ్చును'' అన్నాడు.

అతని కంఠం వణికినట్లుగా అనిపించింది శ్రీవల్లికి. తలఎత్తి ఓరగా చూసింది. అతడి కనుకొలకుల్లో నీళ్లు నిలిచి చెక్కిళ్లపైకి దొర్లుతున్నాయి. వెళ్లిపోతూ గుమ్మం దగ్గ రాగి పైనున్న తువాలుతో కళ్లు తుడుచుకొని, కండ్ల జోడు పెట్టుకొని తలుపుతీశాడు. గుబగుబ బట్టలు సరిచేసుకున్నది శ్రీవల్లి. గుండె ఎందుకో కొట్టుకుంటూంది. 'ఆయన నిజంగా ఇంతబాధ పడ్డారా నామాటలకు'—అనుకున్నది.

రాత్రివచ్చి మందు ఇచ్చి వెళ్లాడు సుజనరావు. మాట్లాడకుండా త్రాగింది. రోజూ రాత్రిళ్లు తన దగ్గర కూర్చునే వాడు, తనకు నిద్రవచ్చేవరకు. ఆ రాత్రి మరచి పోయాడు.

"నానూ! మీ అన్నగారు ఏరి?'' భయంగా అడగలేక అడిగింది.

"చదువుకొంటున్నాడు తన గదిలో. నన్ను వెళ్లి కూర్చోమన్నాడు'' అన్నాడు.

పాలల్లో నానవేసిన రొట్టె తెచ్చి అత్తగారు ఇచ్చింది.

"పూర్తిగా తిను. అబ్బాయి దగ్గరలేడు కదా అని సగం వదిలేసేవు''—అంటూ వెళ్లిపోయింది.

మరువాడు ఒక నర్సు వచ్చింది. ఇక అన్నిపనులూ ఆవిడే చేసుకుపోయేది. ఆనాటినుండి ఏమీ ఆరాటపెట్టలేదు శ్రీవల్లి. చాల బుద్ధిగా ఉండేది. అప్పుడప్పుడు సుజనరావు వచ్చేవాడు.

వచ్చినా శ్రీవల్లి ముఖంలోకి చూడలేకపోయే వాడు. నర్సు తానుంటున్నానని మాట్లాడటం లేదేమోనని బయటకు వెళ్లిపోయేది. సుజనరావు ఒక్క నిమిషం ఉండి వెళ్లిపోయే వాడు.

పూర్వం ఉత్తరంవస్తే, 'వల్లీ! మావయ్య గారు ఉత్తరం వ్రాశారు. నీ ఆరోగ్యం ఎలా గుందని అడుగుతూ. ఏం వ్రాయమంటావు? వంటపిల్లలా అల్లరిచేస్తున్నావని వ్రాయనా!' అనేవాడు. శ్రీవల్లి అటు ముఖంపెట్టి కన్నీళ్లు పెట్టుకొనేది. 'ఏయ్! చంటమ్మాయ్. కోపం వచ్చిందా' అని గిలిగింతలు పెట్టేవాడు. ఊ—అంటూ గారాబుగా గుణుస్తే వెళ్లిపోయేవాడు నవ్వుతూ.

ఇవాళ ఉత్తరం వచ్చింది. తీసుకువచ్చి శ్రీవల్లి చేతికిచ్చాడు. మొదట చదువుకోవటానికి తీసుకుంది. కాని తనతో మాట్లాడని వారిని పలకరించాలనుకున్నది.

"ఏం వ్రాశారు?'' అన్నది.

"ఎప్పుడు పథ్యం పెడతారో రాయమని. వారు రావాలనుకుంటున్నారట''—అన్నాడు ఆవిడ వంక చూసి తలవంచుకొని.

ఉత్తరం చదువుకొంటూండగా వెళ్లిపోయాడు. తమ్ముడితో మామగారికి వ్రాసిన ఉత్తరం పంపాడు—పథ్యం నాలుగు రోజులలోగా పెడతారని. వారు శ్రమ తీసుకొనివస్తే ఇంట్లో వారంతా ఆనందిస్తారని—వ్రాశాడు. శ్రీవల్లి ఉత్తరం చదువుతూంటే మంచంమీద కూర్చుని, "అన్నయ్యకు కోపం ఎందుకు వచ్చింది వదినా?'' అన్నాడు నాను.

ఉత్తరంచూస్తూ, "కోపం వచ్చిందని ఎవరన్నారు?'' అనడిగింది.

"కోపం రాకపోతే అలా ఉంటాడేమిటి? నీకు ఉత్తరం తనే వచ్చి చూపేవాడుగా?'' అన్నాడు నాను.

వాడివంక చూసి, "నాకు తెలీదు'' అన్నది.

"అన్నయ్య చాలా మంచివాడు వదినా'' అన్నాడు జాలిపడుతున్నట్లు.

తీక్షణంగా నాను వంక చూసింది.

నాను లేచి "అన్నయ్యతో ఏమిచెప్పమన్నావు?'' అన్నాడు.


శ్రీవల్లి ముఖముటుచేసుకొని పడుకున్నది. నాను వెళ్లిపోతూ, "నే నేం అన్నానమ్మా నామీద కోపం?'' అని గొణుక్కున్నాడు.

పథ్యం పెట్టిన రోజు మధ్యాహ్నం నిద్ర పోకూడదన్నారు. ఇంట్లో అందరూవచ్చి చెప్పారు కాని సుజనరావు రాలేదు. నర్సు ఆనాటి నుండి రాలేదు. తనతో ఇక మాట్లాడటానికి ఎవ్వరూ లేరనుకుంది. మరునటి రోజు ప్రొద్దుటే అత్తగారు వచ్చి ముఖం కడిగించింది. ఆనాడంతా ఆవిడే దగ్గరుంది.

రెండు రోజుల తర్వాత తండ్రి వచ్చాడు. తండ్రితో వెళ్లిపోతానంది. అయినా వారం రోజు లాగవలసి వచ్చింది.

బెజవాడలో రైలు కదిలేవరకూ సుజనరావును పరీక్షగా చూస్తూనే ఉంది. అతడు అసలు ఏమాత్రం కోపంగా ఉన్నట్లు కనపడలేదు. నవ్వుతూ మాట్లాడుతున్నాడు, మామగారితో. రైలు కదలగానే, "వెళ్లొస్తాము నాయనా!'' అన్నాడు తండ్రి. శ్రీవల్లి తనూ అనాలనుకొంది. గొంతులోనుండి మాట పెగల్లేదు. "ఫరవాలేదు. మంచిదే. నేనెందుకు తిరిగివస్తాను? వెళ్తున్నాను. అంతే—'' అనుకున్నది.

తుని చేరగానే అందర్నీ మరచిపోవాలనుకున్నది శ్రీవల్లి. అయినా సుజనరావు, కుమారపతి లీలగా




చిత్రం—కలువకొలను సదానంద
(వెంకటరామాపురం)

ఆలోచనలలోకి వచ్చేవారు. 'కుమారపతి అయితే తను పోతానంటే వదిలేవాడా! ఇలా తనతో మాట్లాడటం మానివేసేవాడా? భార్యను ఆత డెంత ప్రేమగా చూసుకుంటున్నాడో— ఆవిడ నొక్కసారి చూడాలి తిరిగి ' అనుకునేది.

ఈ ఆలోచనలతో మూడు నెలలు పూర్తిగా తీసుకుంది ఆరోగ్యం పట్టడానికి.

తండ్రి అప్పుడప్పుడూ అడిగేవాడు— "ఏమమ్మా! అల్లుడుగారు ఉత్తరం వ్రాయడం లేదు. నువ్వు వచ్చినతరువాత వ్రాశావా?'' అని. సమాధానం చెప్పకుండా తప్పించుకునేది. గుంటూరునుండి అమ్మాయిని పంపమనివ్రాయక పోయేసరికి అనుమానంతో మళ్లీ ఒకసారి అడిగాడు.

"నేను వెళ్లినప్పుడే వెళ్తాను... అక్కడికి వెళ్లనవలు'' అన్నది శ్రీవల్లి.

కూతురిని ఏమీ అనలేదు—ఎక్కడ కన్నీరు పెట్టుకొని ఆరోగ్యం పాడుచేసుకొంటుందోనని.

కుమారపతి భార్యను చూడలేకపోయినా వాళ్ల వాళ్లను చూసి ఆమెగూర్చి తెలుసుకోవాలను కుంది. వాళ్లగూర్చి తనకు పూర్తిగా తెలీదు. ఆవిడకు మేనమామ. ఇల్లు ఎలా గుర్తించడం అనుకుంటూ వెళ్లింది. పేటపేటంతా తెలిసిన నాయుడిగారి భార్య పుణ్యవతి అని వెంటనే కనుక్కొంది.



ప్రస్థానం    పేపర్ కట్టింగ్—కోరా సీతామహాలక్ష్మి (ఉప్పలూరు)

వాళ్లింటి గుమ్మంలో కాలుపెట్టిందన్న మాటే గాని ఎలా పరిచయం చేసుకోవాలో ఆమెకు తెలీలేదు. తండ్రిపేరు మాత్రం చెప్పింది.

"హైదరాబాద్‌నుండి కాకినాడ వెళ్తూ ఒకావిడ చాల సన్నిహితంగా మాట్లాడింది. ఆవిడ పేరు మరిచిపోయాను. మీరు వారి మేనమామ అని చెప్పింది..." అన్నది శ్రీవల్లి నంగినంగి.

ఎందుకు తొందరపడి వచ్చానా అనుకున్నది. నడవలోకి వెళ్లగానే అక్కడ పెండ్లి ఫోటో ఉన్నది. ఒళ్లు జలదరించింది.

"ఇదిగో ఈమే" అన్నది ఫోటో వంక చూస్తూ.

"అవును—ఆ అమ్మాయి సుశీల. మా ఆడబిడ్డ కూతురండీ" అన్నది ఆ ఇంటావిడ.

చాపమీద కూర్చున్న తరువాత ఆవిడను ఎలా ఏమి అడగాలో అర్థంకాక తలవంచుకు కూర్చుంది. ఈపాటికి అప్పుడే ఆవిడ శ్రీవల్లి తండ్రి తరఫు, ఇటు భర్తతరఫువారి వంశావళి అంతా తెలుసుకొని చుట్టరికం కలుపుకుంది.

సుశీల జీవితం తలచుకొని కన్నీరు కుక్కుకుంది.

—"దాని జీవితం పాడుచేశారు. వాడొక త్రాగుబోతు. దీనిని నానాగడ్డి కరిపిస్తున్నాడు. సరిగ్గా ఉద్యోగం చెయ్యకపోతే అదికాస్తా ఊడింది. దాని పుస్తెల దగ్గరనుండీ అమ్ముకున్నాడు. ఇప్పుడు పుట్టింట్లోపడి అఘోరిస్తూంది"—అన్న దావిడ.

శ్రీవల్లి వినలేకపోయింది. నెత్తిన సుత్తెలతో మోదుతున్నట్లనిపించింది. "కాదు.... కాదు.. ఆయన నాతో చదువుకున్నారు. కుమారపతి అటువంటివాడు కాదు" అన్నది అప్రయత్నంగా పైకి.

# మనసెరుగని మమత

ఆవిడ ఆశ్చర్యపోయింది.

"అయితే వాడు నీకు తెలుసునన్న మాట. నిజమేనమ్మా! అలాగే కనపడేవాడట. కాకినాడలో మావాళ్లు వాడిని చూసుకున్నప్పుడు అదేఅన్నారు—చదువులో కాకపోయినా ఆటలలో, అందంలో మిన్న అని. అయినా ఏముంది? పెండ్లయిన తరువాత తెలుసుకున్నారు—వాడు కాకినాడలో తిరగని కొంపలంటూ లేవని. అందముండి ఏం ప్రయోజనం—గుణం కావాలిగాని" అన్నదావిడ.

ఇక అక్కడ కూర్చోలేకపోయింది శ్రీవల్లి. బొట్టుతీసుకొని వెళ్లిపోయింది. ఆరాత్రి కొద్దిగా జ్వరం వచ్చినట్టయింది. కుమారపతి ఇంత నీచుడనుకోలేదు. ఆ నల్లని కళ్లు, నవ్వుతున్న ముఖం జ్ఞాపకం రాగానే మనసును మెలిపెట్టినట్లనిపించింది.

మరునాడు ఎవరు చెబుతున్నా వినక చిన్న సూటుకేసు తీసుకుని కాకినాడకు బయలుదేరింది. హోటల్లో దిగి వెంటనే రిక్షాలో ఇల్లు వెతకటానికి బయలుదేరింది. సుశీల ఇల్లు కనుక్కోనటానికి పెద్ద కష్టమనిపించలేదు.

గుమ్మంలో కళదక్కి కృశించిపోయినముఖంతో సుశీల కనపడింది. శ్రీవల్లిని వెంటనే గుర్తించింది. "ఎంతమార్పు" అనుకున్నది శ్రీ వల్లి, ఆవిడను చూసి.

"బాగున్నారా" అనడిగిందావిడ.

"ఆఁ! మీరు? మీ అబ్బాయి ఏడి?" ఒక మూల కూర్చొని ఆడుకొంటున్నాడు. ఆవిడ చూపింది.

"మీరలాగున్నారేం?"—అనడిగింది శ్రీవల్లి. ఆవిడ కళ్లల్లో నీళ్లు మెరిశాయి.

—"ఒంట్లో బాగోలేదు" అన్నది.

ఇక ఆగలేకపోయింది శ్రీవల్లి.

"నేను విన్నాను-కుమారపతిగారు చెడుదారులు పట్టారని. మిమ్మల్నిచూస్తే నిజమనిపిస్తూంది. నేనూ వారూ ఇక్కడి కాలేజీలోనే చదువుకున్నాం. ఆయన్ను నేను ఎరుగుదును. నాతో చాల నవ్వుతూ ఉండేవారు. వారి రూపుకున్న సుగుణం వారిలో లేదన్న మాట..." అన్నది.

సుశీల దుఃఖం పట్టలేక ముఖాన్ని చేతులతో కప్పుకొని ఏడుస్తూ నిలబడింది. సుశీల తల్లి ఎవరో వచ్చినట్లు విని లోపలినుండి వచ్చింది.

చాలసేపు ఉన్న తరువాత శ్రీవల్లి వచ్చేస్తూంటే సుశీల అన్నది — "మీరు తుని వెళ్తున్నారా! ఎప్పుడైనా తిరిగివస్తే ఇక్కడికి రండి. అదృష్టముంటే కలుసుకుందాం"—అని.

"తప్పక ఎప్పుడు వచ్చినా వస్తాను· అయితే మీరు హైదరాబాదు వెళ్తారేమో?" అన్నది.

"ఆ అదృష్టం ఎప్పటికో—" అన్నది సుశీల.

శ్రీవల్లి ఆవిడదగ్గరగా వెళ్లి—"అందమైన భర్తను పొందిన మీరెంత అదృష్టవంతులో అనుకున్నాను" అన్నది మెల్లగా.

సుశీల కంఠం వణికింది—"నేనెప్పుడూ... అందాన్ని కోరుకోలేదు. చల్లగా చూసే భర్త కావాలనుకొన్నాను..." అన్నది.

శ్రీవల్లి చెవులలో ఇవే మాటలు హోటల్ గదిలోకి వచ్చేదాకా వెంటవచ్చాయి.

'నాకేం కొదవ? వారంతటి చక్కని వారని కాదనుకుంటున్నా నెందుకు? అందంగా లేరా?... ఉండి లాభమేమిటి?...అయినా వీరి అందంలో లోపం నేననుకున్నదేగాని వారిలో లోపం ఏమిటి?'

ఇక ఆలోచించలేకపోయింది.

'గుంటూరుకు పోతున్నాను. సామానులు అక్కడికి పంపం' డంటూ వైరుచేసి బెజవాడ బండికోసం సామర్లకోటకు వెళ్లింది.

ఇంటి గుమ్మంలో వదినెను చూడగానే నాను సంబరంగా—"అమ్మా! వదిన వచ్చిందే"—అంటూ కేకవేశాడు.

మరిదిచేతిలో పర్సు పెట్టి—"నానూ, రిక్షా వాడిని పంపివేయి. మీ అన్నయ్యగారు కాలేజి నుండి రాలేదా?" అనడిగింది.

"ఇవాళ ఆదివారం వదినా. అన్నయ్య నిద్రపోతున్నాడు తన గదిలో" అంటూ వీధిలోకి వెళ్లాడు.

కోడలినిచూసి, "అదేమిటమ్మాయ్! ఉత్తరమన్నా లేదు" అన్న అత్తగారి మాటలు కూడా వినిపించుకోలేదు.

సుజనరావు ప్రక్కకు తిరిగి పడుకొనిఉన్నాడు. అతడిని చూడగానే తా నెంతగా కష్టపెట్టిందో తలపుకు వచ్చి దుఃఖం ఆగలేదు.

నిద్రపోతున్న భర్త చెంపకు చెక్కిలిచేర్చి ఏడవసాగింది.

కళ్లు అరవిచ్చి శ్రీవల్లిచుట్టూ చెయ్యివేసి—"పిచ్చిపిల్లా! ఎప్పుడు వచ్చావు? ఆరోగ్యం ఎలాగుంది?" అన్నాడు దగ్గరగాలాక్కొంటూ సుజనరావు.

★